నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 14 మే 2023



నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దు : ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. జిల్లాలోని నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు మరియు నకిలీ విత్తనాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు గాను జిల్లా ఎస్పీ శ్రీ కె నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీ వెంకటేష్ తో కలిసి భూత్పూర్ మండల పరిధి నందు సీడ్స్ ప్రొసీడింగ్స్ యూనిట్ లను మరియు స్టాక్ పాయింట్లను అలాగే వారు మెంటైన్ చేస్తున్న వివిధ రకాల రిజిస్టర్లు తనిఖీ చేశారు.ప్రజలు నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా వుండాలన్నారు. నకిలీ పత్తి విత్తనాలనూ అమ్మేవారి సమాచారాన్ని అగ్రికల్చర్ అధికారులకు, పోలీసు వారికి అందించాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, వ్యవసాయ శాఖా యెశ్వంత్, రజిత రెడ్డి భూత్పూర్, వ్యవసాయ శాఖా మురళి, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవ తెలంగాణ- మిడ్జిల్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని వాడియాల లో శనివారం చోటుచేసుకున్నది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చంద్రమౌళి యువరైతు (30)మండలంలోని వాడియాల గ్రామా నికి చెందిన ప్యాట చంద్రమౌళి .తన వ్యవసాయ పొలానికి పోయి తిరిగి వస్తుండగా సైకిల్ మోటార్ అదుపుతప్పి వెల్జాల్ రోడ్డుపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గుర్తించి పాలమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య మంజుల, ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

విద్యుత్ కోతలే

- సమయపాలన లేకుండా విద్యుత్ కోతలు
- మూడు ఫేసుల సరఫరాలో తీవ్ర అంతరాయం
- 8 నుంచి 12 గంటలపాటే సరఫరా
- విద్యుత్ కోతలతో రైతుల ఆందోళన
- ఒకరోజు పగలు, మరోరోజు రాత్రి సరఫరా
- జిల్లాకు కనెక్షన్లు



వేసవి ప్రారంభంలోనే కోతలు విధించడం పట్ల రభి సాగుపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్ 24గంటల పాటు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇందుకు విరుద్ధ పరిస్థితులు కనిపిస్తున్నాయి. పేరుకే ఉచిత విద్యుత్తు సరఫరా లో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతుంది. వ్యవసాయానికి మూడు ఫేసుల విద్యుత్ సరఫరాలో నిరంతర అంతరాయాలు కలుగుతున్నాయి. దీంతో వ్యవసాయానికి సింగిల్ ఫేజ్ ద్వారానే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఈ కారణంగా మోటార్లు సక్రమంగా నడవక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సింగిల్ ఫేస్ ద్వారా వ్యవసాయ మోటార్లు టపాకాయల్లా పేలిపోతున్నాయి. మొత్తం మీద ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ రంగానికి 8 నుంచి 12 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో యాసంగిలో పంటలు వేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు.

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ రంగానికి విద్యుత్ కోతలు మొదలయ్యాయి.మిర్చి వేరుశనగ మొక్కజొన్న ఆముదం పంటలకు ఇప్పుడు సాగునీరు అందాల్సి ఉంది. నాగర్‌కర్నూల్ 1,25,600,వనపర్తి 26 వేలు, నారాయణపేట 32వేలు,మహబూబ్‌నగర్42,500, గద్వాల 4 500 కనెక్షన్లు విద్యుత్ సరఫరా చేస్తుంది. ముగింపు దశలో సాగునీరు లేకుంటే దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతుల అవస్థలు అంతా ఇంతా కాదు. కొన్నిచోట్ల రాత్రి వేళల్లో మరికొన్ని చోట్ల ఉదయం వేళల్లో వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. మరికొన్ని చోట్ల రాత్రి పూట మాత్రమే త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్నారు. నిరంతరం విద్యుత్ ఇవ్వకుండా కోతలు విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాలకు చెందిన రైతులకు మాత్రమే ఇబ్బంది కలుగుతున్నప్పటికీ రాబోయే రోజుల్లో ఎండలు ముదిరితే రైతులకు ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో 22 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం ఉండగా ప్రస్తుతం 18 యూనిట్లు మాత్రమే సరఫరా అవుతుంది. ఎండలు ముదిరినకొద్ది వినియోగం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇదే పరిస్థితి మునుముందు కొనసాగితే వరి వేసిన రైతులు ఎక్కువ ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం నాగర్ కర్నూల్ వనపర్తి గద్వాల జిల్లాల పరిధిలో ఆరుగంటల పాటు సింగిల్ ఫేజ్‌లో విద్యుత్ సరఫరా చేస్తూ మిగతా గంటల్లో త్రీఫేజ్ సరఫరా చేస్తున్నారు. సమయపాలన లేకపోవడంతో వరి, ఆరుతడి పంటలు వేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక గద్వాల నారాయణపేట తదితర ప్రాంతాల్లో వ్యవసాయానికి రోజుకు 8గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతోంది. రిజర్వాయర్లు కెనాల ద్వారా నీళ్లు ఉన్నప్పటికీ విద్యుత్తు సరఫరా లేకపోవడం వల్ల యాసంగి పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదు. ఉదయం వేళల్లో సమయపాలన లేకుండా విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ సింగిల్, డబుల్ ఫేజ్‌ల్లో మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో బోర్‌మోటార్లు నడవడం లేదు. దీంతో యాసంగిలో నాట్లు వేస్తున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు లోడ్‌లో హెచ్చుతగ్గులు ఉండడంతో ట్రాన్స్‌ఫార్మర్లు కొన్నిసార్లు ట్రిప్ అవుతున్నాయి. మోటార్లు కాలిపోతున్నాయి. ఇదిలా ఉంటే విద్యుత్ వినియోగం పెరగడం కోతలకు కారణమని అధికారులు చెబుతున్నారు. అయితే విద్యుత్ కొనుగోళ్లలో పగలు ఒక రేటు రాత్రి మరో రేటు ఉంటుందని, దీన్ని బ్యాలెన్స్ చేసేందుకు కొంత పగలు, కొంత రాత్రి విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తున్నారని తెలుస్తోంది. రైతులు మాత్రం పగటి వేళల్లోనే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నారు.

24 గంటలు వట్టిమాటే..

వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఒట్టి మాటే.. రోజుకు 8 గంటలే సరఫరా అవుతోంది. అది ఓ రోజు పగలు వస్తే ఓ రోజు రాత్రి వస్తుంది. సమ యమంటూ లేదు. ఇచ్చే కరెంటు వరుసగా పగటి వేళలో ఇస్తే బాగుంటుంది. మున్ముందు వేసవి ఎండలు తీవ్రమైతే పంటల పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు.

శంకర్ , బిజినపల్లి

12 గంటలే కరెంటు వస్తుంది

పదేళ్ల నుంచి 5 ఎకరాల్లో వరి సాగు చేస్తున్న. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పింది తప్పా, ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం 12 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతుంది. దీనివల్ల సాగు చేసిన పంటలకు నీరు పారడం లేదు.

జిల్లా 8 గంటలే...

మాకు 8 గంటలే విద్యుత్ సరఫరా అవుతుంది. 24 గంటలు అని చెబుతున్నా, ఆచరణలో అమలు కావడం లేదు. వచ్చే 8 గంటలు కూడా నిరంతరంగా రావడంలేదు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు.

భగవంతురావు, అనంతసాగర్ నాగర్ కర్నూల్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ



నవతెలంగాణ -మిడ్జిల్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జీలుగు విత్తనాలతో పంటలు చౌడు కొట్టేసి పంట దిగుబడి వస్తుందని ఎంపీపీ సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పీఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. జీలుగు విత్తనాలను రైతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 65 శాతం సబ్సిడుతో జిలుగు విత్తనాలను పంపిణీ చేస్తుందని రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీలుగు విత్తనాలు వేసుకోవడం ద్వారా నేలలో చవుడు తగ్గుతుందని,రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోరకు 65శాతం సబ్సిడీ పైన జీలుగా విత్తనాలు ఇస్తున్నారు అని తెలిపారు. ఈ జీలుగ విత్తనాలు మిడ్జిల్ నందు మరియూ రైతు సేవా కేంద్రంలో నందు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతు పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని వెళ్ళాలి. సబ్సిడీ పోను రైతు 30 కిలోల బ్యాగ్ కి 843 రూపాయలు చెల్లించాలని కొరారు. కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ గౌస్, వ్యవసాయ అధికారి సిద్ధార్థ, సీఈవో బాల్ రెడ్డి , డైరెక్టర్ భీమయ్య , వెంకట్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి , కృష్ణారెడ్డి, రముగౌడ్, నవతేజ, రైతులు పాల్గొన్నారు.

వీవోఏ ఏళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



- సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి

నవ తెలంగాణ- మిడ్జిల్

వివోఏ ఏళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని గత 27 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మెకు సిఐటియు గ్రామపంచాయతీ సిబ్బంది, మదర్ తెరిపి మాట్లాడారు. అర్హులైన వియ్యాలను సీసీలుగా గుర్తించి కనీస వేతనం 26000 రూపాయలు గౌరవేతన వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు పుష్పలత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కురుమూర్తి, వెంకటేష్, వివో ఏలు వెంకటయ్య మంజుల గీత దేవమనే వనిజ గ్రామపంచాయతీ సిబ్బంది యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులు వద్దు క్రమబద్ధీకరణమే ముద్దు

- 16వ రోజుకు చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న నిరవధిక సమ్మె విచ్చినం చేసేందుకు ప్రభుత్వం రెండోసారి బెదిరింపుకు పాల్పడింది. శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకు విధులలో చేరకపోతే మిమ్ములను శాశ్వతంగా తొలగిస్తామంటూ హెచ్చరికలు జారీచేసింది. అయినా పంచాయతీ కార్యదర్శి ఐక్యమత్యంతో పోరాటమే ఆయుధంగా భావించి సమ్మెను కొనసాగిస్తున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలు రాసి ఉద్యోగంలో చేరి ప్రభుత్వం మొదట నిర్ణయించిన మూడు సంవత్సరాల ప్రొఫెషనల్ పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మరో ఏడాది పని చేసిన ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తింపు తేవడం లో అవార్డులు తేవడంలో మా శ్రమ ఉందని వారు అన్నారు. ఉద్యోగ భద్రత లేక జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చనిపోతుంటే వారి కుటుంబాలు వీధి నా పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వరంగల్ జిల్లా ఖానాపూర్ లో ఆత్మహత్య చేసుకున్న పంచాయతీ కార్యదర్శి పనిచేస్తూనే స్థానం పోగొట్టుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఎందుకు ఆదుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమ్మెను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్వాల్ రాష్ట్ర కార్యదర్శిలు వినోద్ కుమార్ సంజీవ్ ముదిరాజ్ ప్రదీప్ గౌడ్ మద్దతు తెలిపారు. మీ పోరాటానికి మా మద్దతు ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. బిజెపి పార్టీ హైదరాబాద్ కార్పొరేటర్ లక్ష్మీకాంత్ మద్దతు తెలిపి పదివేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. చనిపోయిన పంచాయితీ కార్యదర్శి సోనీ కుటుంబానికి కూడా పదివేల రూపాయలు అందించారు. ఈ సమ్మెలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివ ప్రసాద్ పాండు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు



ననవ తెలంగాణ -జడ్చర్ల

ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితలల్లో మంచి ర్యాంకులు సాధించిన విశ్వవికాస్ కళాశాల విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అభినందించారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాట్లాడుతు విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం పట్టణంలోని విశ్వ వికాస్ కళాశాల లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన పి చందన (465), పి మాణిక్య (463)తో పాటు జిల్లాస్థాయిలో ప్రథమ ర్యాంకులు, టౌన్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే జడ్చర్ల లోని క్యాంపు కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందంతో పాటు బిఆరెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యత



మిడ్జిల్ : తెలంగాణ ప్రభుత్వం కులమతాలకతీతంగా అన్ని పండుగలకు ప్రాధాన్యత ఇస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వాడియాల గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆయన ముఖ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బొడ్రాయి పండుగ ద్వారా ప్రజలలో చైతన్యం వచ్చిందని గతంలో ఉన్న పాలకులు తెలంగాణ పండుగలను పట్టించుకోలేదని అన్నారు. ప్రజలందరూ కూడా ఐక్యమత్యం తోటి శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని తెలిపారు. ఇంతకుముందుకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రజా ప్రతినిధులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య,ఎంపీపీ సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు, టీఎన్జీవో జడ్చర్ల తాలూకా అధ్యక్షులు కే తిరుపతయ్య, సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు, వేముల ఎంపిటిసి యశోద, బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాండు , సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు ప్రతాపరెడ్డి, బొడ్రాయి నిర్వాహకులు యాదయ్య ,నరసింహ, శంకర్, చిన్నా నరసయ్య సుకుమారు, వెంకటయ్య ,మంగలి నరసింహ, రవికుమార్ ,చంద్రయ్య గౌడ్, రఘు బొర్రా రవికుమార్, పాండురంగారావు గ్రామస్తులు పాల్గొన్నారు

ఘనంగా ఆంజనేయస్వామి ఉత్సవాలు



మహమ్మదాబాద్ : మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో శనివారం ఉదయం నుంచి శ్రీ వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా భక్తులు జరుపుకున్నారు. గ్రామంలో ఆంజనేయస్వామి నామస్మరణంతో గ్రామం పండగ వాతావరణంలా నెలకొన్నది. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామంలో భక్తితో పాటు సేవ గుణాన్ని కలిగి ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి,ఎంపిటిసి కోట్ల రాములమ్మ,డిప్యూటి సర్పంచ్ రామకృష్ణ,దేవనొల్ల చిన్న హనుమయ్య, మాచరం రాఘవేందర్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,అంజనా చారి,హనుమంత్ గౌడ్,గౌరమొల ఆంజనేయులు,వేణు గౌడ్ ,కేశవులు,కోట్ల రాములు,శీలం హనుమయ్య,తదితరులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

16న భట్టివిక్రమార్క పాదయాత్ర ప్రవేశం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

సీఎల్పీ నాయకుడు మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఈనెల 16న రంగారెడ్డి జిల్లా మీదుగా జిల్లాలోని నవాబ్ పేట మండలం కీలాట్ నగర్ లో ప్రవేశించనుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో నవాబ్ పెట్, జడ్చర్ల మండలాల్లో నాలుగు రోజులపాటు ఉంటుందన్నారు. 20వ తేదీన జడర్లలో కార్నర్ మీటింగ్ ఉంటుందని, అక్కడి నుంచి తిమ్మాజిపేట మీదుగా నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రవేశిస్తుందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి, పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం కోసం భట్టి విక్రమార్క పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. పాదయాత్రలో జిల్లాలోని పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ మల్లు భట్టివిక్రమార్క పాదయాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుదామని అన్నారు. ఉదండపూర్ లో భూనిర్వాసితుల సమస్యలను భట్టి విక్రమార్క తెలుసుకుంటారని తెలిపారు.కర్నాటక రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం సంతోషంగా ఉందని, దేశంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రానుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. కర్నాటకలోని సిరుగుప్ప నియోజకవర్గంలో తాను ఏఐసీసీ పరిశీలకుడిగా వెళ్లినట్లు తెలిపారు. కర్నాటక రాష్ట్రంలో కుల, మతాలకతీతంగా ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించినట్లు తెలిపారు. తెలంగాణ, ఇతర రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, ప్రదీప్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, జహీర్ అఖ్తర్, వసంత , బెక్కరి మధు సుధన్ రెడ్డి,, సాయిబాబా, లక్ష్మణ్ యాదవ్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరులో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

- కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహం
- బాలసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసిన నాయకులు
- కర్ణాటక తీర్పు బిజెపికి గుణపాఠం



బాలానగర్‌లో..

నవతెలంగాణ- బాలానగర్

కర్ణాటక ప్రజల తీర్పు బిజెపికి చెంపపెట్టు లాంటిదని రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎం చంద్రశేఖర్ అన్నారు. శనివారం సాయంత్రం బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బస్టాండ్ కూడలి వద్ద భారీగా బాణాసంచా పేల్చారు సంబరాలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఏం. చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల నడివిడిసి పెట్రోల్ ,డీజిల్ ,వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజల నటించడంతో కర్ణాటక ప్రజలు బిజెపికి గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కూడా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేసిన పాదయాత్ర ప్రజలకు కనువిప్పు అయినట్లు ఆయన అన్నారు. మార్పు లేకపోతే ఏమీ లేదని అందుకే ప్రజలు మార్పు కోరుతున్నారని ఆయన అన్నారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి తిరుపతి నందమూరి రాజేష్. నందారం మాజీ సర్పంచ్ హరికిషన్ సింగ్ .శంకర్ నాయక్ ,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

బాలానగర్: రాజాపూర్ మండల కేంద్రం లో కర్ణాటక రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతున్న సందర్భంగా రాజాపూర్ ముఖ్య కూడలిలో శనివారంకాంగ్రెస్ నాయకులు,కార్యర్తలు కలిసి సంబురాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో రాజాపూర్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి కళ్లే పల్లి శ్రీశైలం ఆంజనేయులు శ్రీనుగౌడ్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు లింగం, జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్ షబ్బీర్ భాయ్,, పోలేపల్లి నరేష్, అనిల్ కుమార్ కోస్గి మల్లేష్ మహేష్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ :దేశంలో రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందినందుకు శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర పట కాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు మతాల పేరుతో కులాల పేరుతో రాజకీయాలు చేసిన బిజెపి మాటలు ప్రజలు పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని కర్ణాటక ప్రజలు, గుర్తించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, మున్నూరు సర్పంచి జంగయ్య, పెరుమల్ల, జంగయ్య , ఆదాము,మల్లికార్జున రెడ్డి ఎడ్ల శంకర్, హరి గౌడు, బాలస్వామి, లాలు, బీరయ్య, జహీర్ పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో..

మహబూబ్ నగర్ : కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంపై శనివారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో ఆవరణ, అంబేద్కర్ చౌరస్తాలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఒకరినొకరు స్వీట్లు తిని పించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కర్నాటక రాష్ట్ర గెలుపుతో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కుల మతాలకతీతంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, ప్రదీప్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, జహీర్ అఖ్తర్, వసంత, బెక్కరి మధు సూదన్ రెడ్డి. సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, అవేజ్, అజ్మత్‌అలీ, రాములుయాదవ్, లక్ష్మణ్ యాదవ్, రాములుయాదవ్, అబ్దుల్ హక్ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ పై కాంగ్రెస్ పార్టీ విజయం సాధించారు. సందర్భంగా శనివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ ఆధ్వర్యంలో మండల నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి పాలన చూసి ప్రజలు విసిగిపోయారు. అందుకే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. దేశంలో కర్ణాటక రాష్ట్రం నుండి మార్పు మొదలైందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు, లక్ష్మీకాంత్ రెడ్డి, మోహన్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ సంబురాలు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

కర్ణాటక ఎన్నికల ఫలితాలే తెలంగాణలో రిపీట్ అవుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అన్నారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలారు. ప్రధాన రహదారి పైన అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచి పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మల్లయ్య గౌడ్ నాగర్ కర్నూల్ యువత అసెంబ్లీ ఉపాధ్యక్షులు దానం బాలరాజ్ జిల్లా సీనియర్ నాయకులు ఎండి ఉస్మాన్ నాయకులు జోగుదేవ స్వామి అలాగేమండల నాయకులు చెవ్వ మాధవులు బుచ్చిరెడ్డి మల్లయ్య భాస్కర్ గౌడ్ లక్ష్మయ్య వెంకటయ్య, మన్యం భీమయ్య, నాగసాయిలు, తుగ్య నాయక్, బెన్ని రమేష్ శివకృష్ణ ,యాదయ్య, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్ నగర్‌లో..



మహమ్మదాబాద్‌లో..



వడ్లు కొనుగోలు చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-ఆత్మకూర్

అమరచింత పట్టణ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధర్నా చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. పండించిన పంటను ప్రభుత్వం కొనకుండా నిర్లక్ష్యం చేసుకున్నదని తెలిపారు. రైతులు దాన్య రాసులు పోసుకొని ఎదురుచూస్తున్నారని వారికి వాహనాలు పెట్టి వడ్లను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్,మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ , ఎస్.సిసెల్అధ్యక్షులు ప్రకాశం, వివిధ నాయకులు గంగాధర్, జగన్మోహన్ రెడ్డి ,శివారెడ్డి ,గోపి, తఫిక్, విష్ణు ,తదితరులు పాల్గొన్నారు.

సంతలో ఫోను దొంగలు జాగ్రత్త.!

నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ప్రతి ఆదివారం సంత జరుగుతుంది. మండల మరియు వివిధ ప్రాంతాల నుండి గ్రామాల నుండి వ్యాపారస్తులు వస్తారు, అయితే ఇట్టి సంతలో ఫోన్లే ఎక్కువగా కొట్టేస్తున్నట్లు బాధితులు పేర్కొన్నారు. ఎక్కువగా కూరగాయలు తీసుకున్న సందర్భంలో దృష్టి కూరగాయలు వేసుకునే వాటిపై ఉండడంతో పై జేబు లో ఉన్న ఫోన్లనే ఎక్కువగా కొట్టేస్తున్నట్లు పేర్కొన్నారు .గత ఆదివారం ఒక్కరోజులోనే దాదాపు పది ఫోన్లు పోయినట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మండలం పామాపురం గ్రామం బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ గ్రామ అధ్యక్షులు భాష పెద్ద నాయనాఅబ్దుల్ సాబ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ పామాపురం గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వీరితోపాటు మండల కో ఆప్షన్ సభ్యులు అల్లా భాష, ఎంపీటీసీ గులాబీ గోవింద్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాధవ, నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ మిషేక్, కృష్ణయ్య గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి, రాంచంద్ర యాదవ్, జమ్ములన్న కాశీం పాల్గొన్నారు.

వనపర్తి అభివృద్ధికి నిధులు మంజూరు

నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయించారని, మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి పనులకు రూ.14.7 కోట్లు నిధులు కేటాయిస్తూ శనివారం ప్రభుత్వం జారీ చేసిందని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఘణపురం మండలంలో రోడ్లు, కాంపౌండ్ వాల్స్, కమ్యూనిటీ హాల్స్, ఫార్మేషన్ రోడ్లు నిర్మాణానికి 57 పనుల కోసం రూ.2.87 కోట్లు కేటాయించిందన్నారు. గోపాల్ పేట మండలంలో 18 పనులకు రూ.96.50 లక్షలు కేటాయించిందన్నారు. పెబ్బేరు మండలంలో 51 పనులకు రూ.2.87 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పెద్దమందడి మండలంలో 33 పనులకు రూ.2.5 కోట్లు, రేవల్లి మండలంలో 31 పనులకు రూ.1.54 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. శ్రీరంగాపూర్ మండలంలో 27 పనులకు రూ.1.36 కోట్లు, వనపర్తి మండలంలో 53 పనులకు రూ.3.07 కోట్లతో కలిపి మొత్తం 270 పనులకు రూ.14.70 కోట్లు మంజూరు చేసిందని మంత్రి పేర్కొన్నారు. గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించిన సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

కొత్తకోటలో ఖత్నా క్యాంపుకు విశేష స్పందన

నవ తెలంగాణ- కొత్తకోట



కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని క్యుఆర్ ఫంక్షన్ హాల్లో అమీనుల్ మిస్కీన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖత్నా క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఖాత్నా క్యాంపుకు మున్సిపల్ కౌన్సిలర్ ఖాజ మైనోద్దీన్,కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్ లు సందర్శించి ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో ఉచిత ఖత్నా క్యాంపు నిర్వహించి ఉచిత సేవలు అందిస్తున్న ట్రస్ట్ అధ్యక్షులు అబ్దుల్ లతీఫ్ లను ట్రస్టు సభ్యులకు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా అమీనుల్ మిస్కీన్ ట్రస్ట్ అధ్యక్షులు,మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ..గత 19 సంవత్సరాల క్రితం అమీనుల్ మిస్కీన్ ట్రస్టు ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఉచిత ఖత్న క్యాంప్ నిర్వహించి సేవలు అందిస్తున్నామని..ఇది 17వ ఖత్నా క్యాంపు అని..కరోనా కారణంగా రెండు సంవత్సరాలు క్యాంపు నిర్వహించలేదని..గత సంవత్సరం 224 మంది చిన్నారులకు సున్తీ చేయించి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రికార్డు సృష్టించామని ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కుల మతాలకతీతంగా సున్తీ చేయించుకుని ఆరోగ్యవంత మైన జీవితం గడపాలని సూచించారు. ఖత్నా క్యాంపులో చిన్నారుల వెంట వస్తున్న తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు అబ్దుల్ లతీఫ్ తెలిపారు.ఈరోజు నిర్వహిస్తున్న ఖత్న క్యాంపులో ఇప్పటికే 250 మంది పేర్లు నమోదు చేసుకున్నారని..ఈ సంఖ్య ఇంకా పెరగవచ్చని చెప్పారు.ఈ ఖత్నా క్యాంపులో డాక్టర్ తౌఫిక్ ఇమామ్,డాక్టర్ ఎండి ముజీబ్ లు పాల్గొని ఖత్న నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉండగా ట్రస్ట్ సభ్యులు హఫీజ్, ఫయాజ్,జావీద్,ఇద్రీస్,ఫజీల్, హబీబ్,ఖాలిక్,రఫీక్,మెడికల్ ఫెరోజ్,ఖదీర్,రౌఫ్,అజ్జులు వాలంటీర్లుగా సేవలు అందించారు.

జెవివి వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కొత్తకోట : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులకు విద్యార్థులు హాజరై వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు , జెవివి వనపర్తి జిల్లా అధ్యక్షులు దేవని ప్రవీణ్ కుమార్ కోరారు. బుద్ధారం గ్రామంలో విశ్వ వాణి గ్రామ అభివృద్ధి సంఘం భవనంలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు జిల్లాలోనీ వివిధ కేంద్రాలలో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభమై వారం రోజులపాటు నిర్వహిస్తు, ఫన్ మాథ్స్ స్పీడ్ మాథ్స్, నిత్యజీవితంలో జీవశాస్త్రం మరియు భౌతిక రసాయన శాస్త్రాల ప్రాముఖ్యత, మ్యాజిక్, పాటలు, సైన్స్ టాయ్స్, ఓరిగామీ, మిరాకిల్ ఎక్స్పోజర్ వంటి కార్యక్రమాలు విద్యార్థులకు చెప్పడం జరిగిందని అన్నారు. ఆర్పీగా వ్యవహరించిన రఘు స్పీడ్ మ్యాస్ సరదా మ్యాస్ తరగతులను తీసుకొని పిల్లలను అలరించడం జరిగిందని అన్నారు. జెవివి సంస్కృతిక కళాబృంద బృంద సభ్యులు శివలింగం పాటలు ఎలా పాడాలో పాట పాడుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఉమామహేశ్వర్, వజిత్, మహేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వస్తా..

- జీహెచ్ఎం రాములు దయాల్

అయిజ : అయిజ టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వస్తానని ప్రజల ఆశీర్వాదం, మీడియా సపోర్ట్ కావాలని గెజిటెడ్ హెడ్మాస్టర్, ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాములు దయాల్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి ఏ పార్టీ ఆహ్వానించినా వెళ్తానని తెలిపారు. సమాజానికి సేవ చేసేందుకు ముందుకు వస్తున్నానని ఇందుకు ప్రజల ఆశీర్వాదం కావాలని కోరారు. గతంలో ఆశయ సాధన సమితి స్థాపించి ఆ సంస్థ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే పలు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, జీహెచ్ఎం గా తనదైన శైలిలో విద్యార్థులకు సేవలు అందించాలని చెప్పారు. పూలే అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేశానని తెలిపారు. తాను పనిచేసిన గ్రామాల్లో పూలే, అంబేద్కర్, గాంధీ విగ్రహాలను సొంత ఖర్చుతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2015, 16 లో ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో అయిజ మండలంలోని సర్పంచ్లను సన్మానించి అన్ని వర్గాల సపోర్ట్ పొందానని చెప్పారు. ఏ పార్టీ ఆహ్వానించినా తాను వెళ్తానని తెలిపారు. పార్టీ ఏదైనా రాజకీయాల్లోకి మాత్రం రావడం ఖాయమని చెప్పారు. వేసవి సెలవుల్లో అలంపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు తిరిగి ప్రజలకు తన గురించి పరిచయం చేసుకుంటానని చెప్పారు.

ఇంటర్ విద్యార్థుకు ఘన సన్మానం

నవతెలంగాణ పెబ్బేరు

ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన అంబేద్కర్ నగర్ కు చెందిన సోని (968), లోకేష్ (945), లలిత (933), దీప్తి (922), మరియు ఒకేషనల్ కోర్సులలో చందు (959), మహేశ్వరి (950), మైత్రి (947), సౌమ్య (942), మీనాక్షి (940), శ్రావణి (904) మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ శాలువా కప్పి సన్మానించారు.అనంతరం చిన్ననాటి నుండి విద్యార్థులను సరైన మార్గంలో నడిపించి వారిని గురుకులాలలో సీట్లు సంపాదించే విధంగా బోధించి నేడు ఇంతటి ఫలితాలు సాధించేందుకు తన వంతు కృషిచేసిన పట్నం రాజశేఖర్ ను ఈ సందర్భంగా సన్మానించారు.

డార్విన్ సిద్ధాంతం తొలగింపు అశాస్త్రీయం

- సమాజం శాస్త్రీయ సూత్రాలను స్థాపించగలిగింది
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్



నవతెలంగాణ- వనపర్తి

డార్విన్ సిద్ధాంతం తొలగింపు ఆశాస్త్రీయమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెల్లరాళ్ళ పల్లి గ్రామంలో లిటిల్ స్టార్ హైస్కూల్లో నిర్వహిస్తున్న విద్యావైజ్ఞానిక శిక్షణ తరగతుల్లో ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రీయ ఆలోచనలు అనే అంశంపై ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిలబస్ రేషనలైజేషన్ పేరిట జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ



(ఎన్సీఈఆర్టీ) పదవ తరగతి జీవశాస్త్ర పుస్తకాల నుంచి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించిందన్నారు.. విద్యార్థులపై సిలబస్ భారాన్ని తగ్గించే పేరిట అత్యంత ముఖ్యమైన చాప్టర్ను తొలగించడం గర్హనీయం అని అన్నారు. మానవాళి మనుగడకు సవాలుగా నిలుస్తున్న అనేక సమస్యలకు జీవ పరిణామ సిద్ధాంతం సమాధానం చూపిస్తుందన్నారు. కరోనా లాంటి అనేక మహమ్మారిలు మున్ముందు వచ్చే అవకాశం ఉన్నదని, వాటి అంచనా జీవపరిణామ సిద్ధాంతం ఆధారంగానే జరుగుతుందన్నారు. ఇప్పటికే భారత దేశంలో సైన్స్ బోధన చాలా లోపభూయిష్టముగా ఉన్నదన్నారు. సాంప్రదాయ విద్య, నైతిక విద్య పేరుతో శాస్త్రీయంగా నిరూపితమైన అంశాలను మరుగున పడేయడం దురదృష్టకరం అన్నారు. డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడాన్ని శాస్త్రవేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. విద్యావేత్తలు, శాస్త్రవేత్తల సమూహం బ్రేక్ త్రూ సైన్స్ సొసైటీ ఎన్సీఈఆర్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బహిరంగ లేఖ రాసిందన్నారు. జీవపరిణామ సిద్ధాంతం జీవుల పరిణామ క్రమాన్ని విద్యార్థులకు విశదీకరించడంలో కీలక భూమిక పోషిస్తుందన్నారు. డార్విన్ సిద్ధాంతం విద్యార్థులలో సునిశిత పరిశీలన, విమర్శనాత్మక ఆలోచనను పెంపొంది స్తుందన్నారు. డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడాన్ని శాస్త్రీయ దృ కృథం కలిగిన వారందరూ ఖండించాలన్నారు. ఈ తొలగింపును అడ్డుకోకపోతే భవిష్యత్తులో అనేక అంశాలను ఇదే విధంగా తొలగించి మళ్ళీ మనల్ని మధ్య యుగాలకు తీసుకుపోయే ప్రమాదమున్నదన్నారు. చిన్నవయసు నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించాలంటే అనేక పరిశోధనల అనంతరం నిరూపితమై న సిద్ధాంతాలు ఖచ్చితంగా సిలబస్లో ఉండేలా చూడాలన్నారు. మూఢ నమ్మకాలు, అశాస్త్రీయ అంశాలు సిలబస్లో చొప్పిస్తే భవిష్యత్ లో సైన్స్ రంగంలో పరిశోధనలు మందగి స్తాయన్నారు. శాస్త్ర పరిశోధన రంగంలో ఇప్పటికే మనం ఎంతో వెనుకబడి ఉన్నామని, ఇలాంటి నిర్ణయాల వల్ల మరింత వెనుకబడిపోతామన్నారు. వెంటనే ఈ తొలగింపు నిర్ణయాన్ని మార్చుకుని డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని తిరిగి సిలబస్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి జబ్బార్, టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవిప్రసాద్, ప్రజా కవి, గాయకులు కాకం అంజన్న, ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది,సహాయ కార్యదర్శి రాఘవ,విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



పట్టా భూములో రోడ్డు వేసిన పట్టించుకోని అధికారులు : రాచాల



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి మండలం నాచహల్లి గ్రామ శివారులో పట్టా భూమిలో రోడ్డు వేశారని దీనిని వెంటనే తొలగించాలని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామానికి చెందిన పెద్ద కురుమన్న చిన్న కురుమన్న సాయిలు వెంకటస్వామి వారి కుటుంబ సభ్యులకు 236,237, 242, సర్వే నెంబర్లలో పట్టాభూమి ఉందని ఈ పట్టా భూములు ఈ రైతుల అనుమతి లేకుండా రోడ్డు వేశారని ఇదేంటి నీ ప్రశ్నిస్తే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేస్తున్నామని తెలిపారు దీనికి ఆ రైతులు కోర్టు ద్వారా స్టే తెచ్చుకున్నారు ఈ స్టే చూపిన కూడా ఎవరి మాట వినకుండా రోడ్డు వేశారని వనపర్తి జిల్లాలోని అధికారులు డా.బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అమలు చేయకుండా కేవలం నియంత నిరంజన్ రెడ్డి ఆదేశాల ప్రకారమే పనిచేస్తున్నారని ఈ భూమికి ఇరువైపులా 235,240 సర్వే నెంబర్ల లో ప్రభుత్వ భూమి ఉందని మధ్యలో వీరి యొక్క పొలం ఉందని వీరిని ఇబ్బంది పెట్టి ఇక్కడ నుంచి పంపించినట్లయితే కబ్జా చేసుకోవచ్చనే ఉద్దేశంతో ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు, వారికి సమాచారం ఇవ్వకుండా కోర్టు స్టే ఇచ్చినా కూడా కేవలం మంత్రి ప్రోద్భలంతోనే రోడ్డు వేస్తున్నారని, ఇదేమిటని ప్రశ్నించిన పాపానికి రైతులపై దాడికి పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.వనపర్తి జిల్లాలో అధికారులు నియంత కనుసన్నల్లో పనిచేస్తూ తమ దగ్గరకి వచ్చిన ఫిర్యాదులను పట్టించుకోకుండా కోర్టుకెళ్లండని చెప్పటం ఫ్యాషన్ గా మారిందన్నారు. తప్పని పరిస్తితుల్లో కోర్టుకెళ్లి స్టే తెచ్చుకుంటే కోర్టు ఆదేశాలు కూడా అమలు చేయకుండా పేద ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పట్టా భూమికి ఇరువైపుల 235,240 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమి ఉన్నందున ఈ మధ్యలో ఉన్న రైతులను ఇబ్బంది పెట్టి వాళ్ళను పంపించి ఆ భూములను కబ్జా చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈవిధమైన చర్యలకు పాల్పడుతున్నారన్న అనుమానం కలుగు తోందన్నారు. అమాయక గిరిజనులు రెచ్చగొట్టి బీసీల పైన దాడులు చేయించడం సరికాదని ఈ విధానం మనకు కాకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. మంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే నియోజకవర్గంలో ఎస్టీల అభివృద్ధికి మంజూరైన కోట్లాది రూపాయలు నీ స్వంత భూమికి రోడ్డు వేసుకునే బదులు అవసరం ఉన్న తండాలకు రోడ్డు వేయవచ్చు కదా అని చురకలంటించారు. గిరిజన కూడా వాస్తవాలు తెలుసుకోకుండా ఈ విధమైనటువంటి దౌర్జన్యాలకు పాల్పడటం మంచిది కాదని, నియంత మాటవిని దౌర్జన్యాలు చేస్తే అనవసరంగా కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఎవరిష్టం వచ్చినట్టు వాళ్ళు రోడ్డు వేసుకుంటుంటే అధికారులు ఏం చేస్తున్నారని, ప్రజలు కట్టిన పన్నులతో జీతాలు తీసుకుంటున్న అధికారులు ప్రజా సమస్యలు మాత్రం పట్టకుండా వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించడం చేతకాకపోతే ఉద్యోగాలకు రాజీనామా చేయాలని హితవుపలికారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఈ ప్రాంత ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రి పదవి చేపట్టిన నిరంజన్ రెడ్డి బీసీలనే టార్గెట్టుగా పెట్టుకుని దాడులు చేయిస్తున్నారని, బీసీలను ఇబ్బంది పెట్టే చర్యలు మానుకోకపోతే బీసీల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు అంజన్న యాదవ్ గ్రామ ఉప సర్పంచ్ అబ్దుల్లా, వార్డు సభ్యులు రాజు, చంద్ర మౌళి,అంజి, లక్మయ్య, వెంకటయ్య, బాధిత రైతులు పెద్దకుర్మన్న, చిన్న కుర్మన్న, సాయులు,వెంకటస్వామి,అరుణమ్మ, రుక్నమ్మ, చిట్టెమ్మ నాగమణి, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీల సమ్మె

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు 14 రోజుల నుంచి సమ్మె బాటలో తమ హక్కులను డిమాండ్లను పరిష్కరించాలని తెలిపారు. రెగ్యులర్ చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కార్యదర్శుల డిమాండ్లకు ససేమిరా అంటూ శనివారం మధ్యాహ్నం 12 గంటలకు విధులకు హాజరు కాని కార్యదర్శులను తొలగిస్తూ తక్షణమే కొత్త నియామకాలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారులకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమార్ గారు ఆదేశాలు జారీ చేశారు ఈ నేపథ్యంలో శనివారం ఆదివారం అధికారులు సెలవు పెట్టుకోకుండా కార్యాలయాల్లో ఉంటూ గతంలో పంచాయతీ కార్యదర్శి పరీక్ష రాసిన నిరుద్యోగ యువతీ యువకులను గుర్తించి కొత్త నియామకాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు పాలనపరంగా ఇబ్బందులు తలెత్తకుండా కొత్తవారిని తీసుకొ వాళని అన్నారు . కార్యదర్శిలకు నెలకు పదిహేను వేల రూపాయలు మాత్రమే జీతం ఇస్తామని అంటున్నారు ఇంతకు ముందు పని చేసిన కార్యదర్శులకు 29 వేల రూపాయలు జీతం ఇచ్చినారు వీళ్ళకి ఎందుకు 15 వేల రూపాయలు ఇస్తున్నారు పరిస్థితి ఏంది వీధిలో చేరిన తర్వాత మళ్లీ తొలగించడానికి అవకాశం ఉంటుందా సమ్మెలో ఉన్న కార్యదర్శులు మళ్లీ వస్తే మా పరిస్థితి ఏంది అని కొత్తగా చెరాలనుకుంటున్నా వారి యొక్క అభిప్రాయాలు ఈ కారణాల దృష్ట్యా కొత్తగా చెరాలనుకుంటున్నా వారు వెను తిరుగుతున్నారు గ్రామస్థాయిలో పూర్తి అవగాహన ఉన్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు ఇంతవరకు జరిగినటువంటి అభివృద్ధి పనులపై పూర్తి సమాచారం వారితోనే ఉంది కొత్త వారి ద్వారా ఇబ్బందులు ఎదురవుతాయని గ్రామ ప్రజలు అంటున్నారు

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో కార్యకర్తల్లో జోష్



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల కేంద్రంలో ఈరోజు కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీతో గెలిచినందుకు, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తానందు బానసంచా కాల్చి, ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కారపాకుల వెంకట్రాములు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సత్యనారాయణ, బిసి సెల్ మండల అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరాస్వామి, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, నరేందర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్,అసెంబ్లీ యుత్ ఉపాధ్యక్షులు శివ,ఆల్వాల సాయి తేజ, టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ జహంగీర్, టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ధ్యక్షులు గంధం సునీల్,గౌని యుగేందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సర్వేశ్, మాజీ డైరెక్టర్ రాములు, టౌన్ ఉపాధ్యక్షులు రజక నరసింహ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ్మా, ఈశ్వర్ రెడ్డి రాజ్ నాయక్,కురుమయ్య, నరసింహ గౌడ్,బాల్ చందర్, గంధం సాయి సుధాకర్ గౌడ్,శివ, గోపాలకృష్ణ,మందగిరి రాముడు,శివ,బి ఎన్ నరేష్, పరశు రాముడు సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ శ్రీకాంత్ ప్రవీణ్, ముందు,శాఖపురం తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు,

కొత్తకోట : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పట్ల కొత్తకోటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారోత్తం రెడ్డి ఆధ్వర్యంలో బాణా సంచులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వేన్ సర్పంచ్ విశ్వనాథం, గుంత రమణ, కావాలి అశోక్, శివుడు, గిరి, బాలరాజు, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో శనివారం మధ్యాహ్నం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్ణాటక ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ విజయంపై కాంగ్రెస్ నాయకులు గెలుపు సాంబురాలు చేసుకున్నారు .ఈ సందర్భంగా మహాత్మా గాంధీ ,ఇందిరా గాంధీ, అంబేద్కర్, విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీ చౌక్ నందు బాన సంచ కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్,మండల అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గ యువజన సంఘ నాయకులు తులసిరాజు,జిల్లా నాయకులు అయిబ్ ఖాన్, పట్టణ ఎస్సీసెఎల్ నాయకులు మధు, ఏర్లదీన్నే శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు జబ్బార్, రహమతుల్లా, మొబైల్ కాజా, చాంద్ పాషా, బీసీ సెల్ నాయకులు గాండ్ల రఘు, బాలా గౌడ్, మన్యం, పిసెంచేర్ల కాజా, తదితరులు పాల్గొన్నారు.

ధరూరు : కర్ణాటక రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ ఘన విజయం సాధించినందుకు గాను జోగులంబ గద్వాల జిల్లాలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి ,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. నాయకులు కార్యకర్తలు కేరింతలతో విజయోత్సవ ర్యాలీలో అదేవిధంగా ధరూర్ మండలంలోని వైయస్సార్ చౌరస్తాలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి బాణసచారాలు బాణాలు కాల్చారు నాట్యం చేశారు. ఈ కార్యక్రమంలో జోగులంబ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలు తాలూకాలోని మండలాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వెల్దండ : కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం హైద్రాబాద్,శ్రీశైలం జాతీయ రహదారిపై బాణసంచా, టపాకాయలు పేల్చి స్వీట్లు పంచి నాయకులు,కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి,తాలుకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జోగయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ ,హామీద్,ఎర్ర శ్రీను,ముదిగొండ రమేష్,నిరంజన్ గౌడ్,భరత్,తిరుపతి గౌడ్,దశరథ్ నాయక్,ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

వెల్దండ : కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం హైద్రాబాద్,శ్రీశైలం జాతీయ రహదారిపై బాణసంచా, టపాకాయలు పేల్చి స్వీట్లు పంచి నాయకులు,కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి,తాలుకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జోగయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ ,హామీద్,ఎర్ర శ్రీను,ముదిగొండ రమేష్,నిరంజన్ గౌడ్,భరత్,తిరుపతి గౌడ్,దశరథ్ నాయక్,ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

నేడు ఆత్మగౌరవ సభ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో ఆదివారం పెద్దమందడి ఎంపీపీ మేగారెడ్డి అధ్యక్షతన 5 వేల మందితో ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేయనున్నట్లు ఉద్యమ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్ తెలిపారు. ఈ సభకు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమయ్యే ఆత్మగౌరవ సభకు వనపర్తి నియోజకవర్గంలోని అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి-ఎంపీపీ

నవతెలంగాణ -పెద్దమందడి.



ఈనెల 14వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్లో సాయంత్రం 5 గంటలకు సేవ్ వనపర్తి అనే నినాదంతో తలపెట్టిన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.వనపర్తిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ఆత్మగౌరం అనే పదానికి చోటులేకుండా పోయిందని, అందుకే నియంత కబంధ హస్తాల నుండి వనపర్తిని రక్షించుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఈసభను ఏర్పాటు చేస్తున్నామని వారు అన్నారు.సేవ్ వనపర్తి నినాదంతో ఏర్పాటు చేసిన ఈ సభకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరవుతారని వారు తెలిపారు.అవినీతి, అన్యాయాలను నిర్మూలించేందుకు ప్రశ్నించే గొంతుకగా నిర్వహించే ఈ సభకు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలిరావాలని, రాజకీయం ఒక వ్యాపారంగా మారిన నేటి సమాజంలో ప్రజలు కేవలం పాత్రధారులు గానే మిగిలిపోతున్నారని, ప్రశ్నించే గొంతుకలను ఎక్కడికక్కడ గొంతు నొక్కుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఈసభకు విశిష్ట అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి,గౌరవ అతిథులుగాసాయి చరణ్ రెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పెద్ద ఎత్తున హాజరవుతారని వెల్లడించారు.

తల్లిని మించిన దైవం సృష్టిలో లేదు

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

నవ తెలంగాణ- కొత్తకొట



ఈ సృష్టిలో తల్లికి మించిన దైవం మరొకటి లేదని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. నేడు మదర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే అమ్మతో గడిపారు. దేవరకద్ర నియోజక వర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ముందుగా తల్లి ఆశీర్వాదం తీసుకొని కార్యక్రమా లకు బయలు దేరుతారు. అమ్మ దీవెనలు ఉంటే ఎవరికైనా విజయం వరిస్తుందని అందుకు నిదర్శనం నేనే అని అన్నారు. మా అమ్మ ఆశీర్వాదం వల్ల నేను ఇంత స్థాయికి ఎదిగానని చెప్పుకొచ్చారు.ఎవరైనా తల్లిదండ్రులను ప్రేమగా చూసుకుంటే వారి జీవితంలో ఎలాంటి ఇబ్బందులు కష్టాలు ఉండవని తెలిపారు. మదర్స్ డే సందర్భంగా అమ్మతో శుభాకాంక్షలు తెలిపారు.

11 మంది విద్యార్థులకు పదికి పది పాయింట్లు.

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ఏం.వి. రామన్ పాఠశాల యందు గత శు క్రవారం వచ్చిన ఫలితాలలో మొత్తం పాఠశాల విద్యార్థులు 162 మంది గాను మొత్తం 100శాతం ఉత్తీర్ణతతో సాధించారు. వీరిలో 11 గురు విద్యార్థులు 10కి 10 పాయింట్లు తెచ్చుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. శశిధర్, అక్షయ ,నాగ క్రాంతి ,కృష్ణారెడ్డి ఆదిరెడ్డి ,భరత్ రెడ్డి ,సహస్ర రెడ్డి, ఎండి సోహెబ్, సాంబశివుడు, ఉదయ్ కుమార్, సాయి వర్షిత, పదికి పది పాయింట్లు సాధించారు.ఇట్టి గొప్ప ఫలితాలను ప్రభంజనం సాధించడానికి కృషి చేసిన మా ఉపాధ్యాయ బృందానికి సహకరించారు. ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి పాఠశాల చైర్మన్ మొగిలి శ్రీధర్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో ధరణి పోస్టల్ రద్దు. : కాంగ్రెస్

నవ తెలంగాణ - వంగూరు

గతంలో కాంగ్రెస్ పాలనలోనే రైతన్నలకు మేలు జరిగిందని కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం జూడో యాత్రలో భాగంగా వంగూరు మండలంలోని కోనేటి పూర్ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ రైతన్నల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలమైందని, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బిఆర్ఎస్ పేరుతో జాతీయ పార్టీ అని చెప్పి నాటకానికి ఒడిగట్టారని వారు అన్నారు. . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట్ల కరుణ రంగారావు మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ఎంపీటీసీ రమేష్ గౌడ్ జనార్ధన్ రాజు జగపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలి

• సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి



నవతెలంగాణ -ధరూర్

తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టీఎన్జీవో భవనంలో వీవీ నర్సింహా అధ్యక్షతన జరిగిన జిల్లా వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకొని ప్రతి ఎకరాకు రూ. 20 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సరైన సమయంలో ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే రైతులు ఆరుగాలం పండించిన పంటలను నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. అకాల వర్షాలతో చాలా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వెంటనే ఆర్ అండ్‌బీ వారు సమగ్ర సర్వే చేసి మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, జి.రాజు, పరంజ్యోతి, నర్మదా, ఉప్పేర్ నర్సింహా, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, ఈశ్వర్, బాషా, ప్రవీణ్, రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధి బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామానికి చెందిన పకాడి కలమ్మ గత కొంతకాలం గా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీపీ జయప్రకాష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పరార్శించిన వారిలో నాయకులు జలంధర్, రవి, జగదీశ్వర్, రామస్వామి, శేఖర్, శ్రీనుయాదవ్, జగన్, బసవరాజ్, పరమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత కంటి వెలుగు ప్రారంభం

గట్టు : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద శనివారం రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ధనలక్ష్మీకృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రంలో ప్రజలందరికీ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎవరూ కంటి సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో కంటి పరీక్షలను నిర్వహించి అద్దాలతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేస్తు న్నారని అన్నారు. కో-ఆప్షన్ సభ్యులు సత్యనారాయణ, సిబ్బంది, ఉపసర్పంచ్ సుజాత రంగస్వామి, దేవన్న, గోపాల్, బుడ్డన్న పాల్గొన్నారు.

గాయకులకు శిక్షణా తరగతులు

ధరూర్: ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 19 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజానాట్యమండలి గాయకులకు పాటల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు అలీ అక్బర్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.. గాయకుల శిక్షణా శిబిరానికి జిల్లా నుంచి ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. పీఎన్ఎం జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆశన్న ఉన్నారు.

ఈథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలను రద్దు చేయాలి


ఊట్కూర్‌లో..

నవతెలంగాణ-ఊట్కూర్/ధన్వాడ

మరికల్ మండలం చిత్తనూర్, కృష్ణ మండలం హిందూపూర్‌లలో ఏర్పాటవుతున్న ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలను రద్దు చేయాలని కేవీఎన్ పీఎస్ నాయకులు బండారి లక్ష్మణ్, ఎగ్లాస్పూర్ రైతు మండలి నాయకులు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఊట్కూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాలుష్యంతో వ్యవసాయం దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలు మానవమనుగడ, జంతు జీవజాల మనుగడకు తీవ్రముప్పు కల్గిస్తున్న ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలను రద్దు చేయాలని కోరారు. మే 15న మక్తల్‌లో చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ప్రజలు, రైతులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ ప్రతినిధులు ఎం.వెంకట్రాములు, జిల్లా కన్వీనర్ ఎం.సుదర్శన్, కో- కన్వీనర్ బండారి లక్ష్మయ్య, నిర్మూలన పోరాట సమితి మహాదేవ్, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

తప్పకుండా రసీదు తీసుకోవాలి


గట్టులో..

ఊట్కూర్: రైతులు ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు అన్నారు. మండల కేంద్రంలోని పోలీసు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా సీడ్ షాప్స్, ఫర్టిలైజర్ షాప్స్ పై విస్తృతంగా దాడులు నిర్వహించి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. షాప్ యజమానులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉన్నారా లేదా అని పరిశీలించారు. విత్తన ప్యాకెట్స్‌ను, ఎరువులను, బిల్ బుక్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో ప్రతి ఒక్కరూ రిసిప్ట్ ఇవ్వాలని అలాగే రైతులు విత్తనాలు ఎరువులు కొనేముందు తప్పకుండా రసీదు తీసుకోవాలని పంట పండేంతవ రకు రసీదులను జాగ్రత్తగా ఉంచుకోవాలని పోలీసులు తెలిపారు.

గట్టు : మండలంలోని సీడ్స్ మరియు ఫర్టిలైజర్ షాప్‌లను ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికార హనుమంత్ రెడ్డి కలిసి దుకాణాలను తనిఖీ చేశారు. షాప్ లో యజమానులతో మాట్లాడుతూ నకిలీ విత్తనాలు కానీ ఎరువులు గాని అమ్మితే కఠినమైన చర్య ఉంటుందని వారు తెలియజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు

అయిజ: మున్సిపాలిటీ కేంద్రంలో జెడ్పీటీసీ నిధులతో గద్వాల రోడ్డు ఆర్ అండ్‌బీరోడ్డు నుంచి కట్ట కింద తిమ్మప్ప స్వామి దేవస్థానం వరకు సీసీ రోడ్డు పనులను నిర్మించేందుకు నిధులు మంజూరైనట్లు జిల్లా మాజీ గ్రంథాల చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ ఎక్లాస్‌పురం పుష్ప నరసింహారెడ్డి, ఎంపీటీసీ రాముడు, బీఆర్ఎస్ వెంకటేష్ తెలిపారు. అనంతరం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్‌అండ్ బీ రోడ్డు నుంచి కట్టకింద తిమ్మప్ప స్వామి వారి దేవస్థానం వరకు సీసీ రోడ్డు నిర్మించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, పురపాలక సంఘ వైస్ చైర్మన్ మాల నర్సింహులు, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ మైబు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలి

నవతెలంగాణ- కందనూలు:

ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. తారా సింగ్ డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వమే పెట్టుబడిగా వారికి మద్దతుగా ఉంటూ ప్రభుత్వ రంగ విద్యాసంస్థలను కనుమరుగయ్యేవిధంగా చేయడం జరు గుతుందన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు కార్పొ రేట్ విద్యాసంస్థల హెూల్డింగ్లను ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని జీవోల కు అనుగుణంగా ఫీజులను వసూలు చేయాలన్నారు. ముందస్తుగా ఎలాంటి పుస్తకాలు అమ్మొద్దని సమ్మర్ క్యాంపుల పేరుతో విద్యార్థుల నుంచి వేల ఫీజు వసూలు చేస్తూ పాఠశాలలు మరియు కళాశాల లు నిర్వహిస్తూ వేసవి సెలవులు ప్రకటించినటువంటి ప్రభుత్వ సెలవులను విద్యార్థులకు ఇవ్వకుండా విద్యార్థులపై మానసిక ఒత్తిడిని తీసుకొస్తున్నారన్నారని అన్నారు. జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, రాజేష్, రామకృష్ణ, జిల్లా నాయకులు తేజ శివ చైతన్య మహేష్ వంశీ శంకర్ నందు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలి

నవతెలంగాణ- తెలకపల్లి

వీవోఎల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు రూ. 26వేలరూపాయలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె దీక్షలు శనివారం 27 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాల నుండి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సామాజికంగా సేవలు అందిస్తున్నామని అయినా కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీవోఏల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కోశాధికారి మల్లేష్, ఖాజాబి, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

• రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

నవతెలంగాణ- తెలకపల్లి

కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈ నెల 22, 23, 24 తేదీలలో మండల కేంద్రంలో నిర్వహించే తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రైతు సంఘం శిక్షణ శిబిరాలను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పగించడం, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ చేతుల్లోకి ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తే ఢిల్లీలో లక్షలాది మంది రైతులు సంవత్సరం పాటు ఉద్యమిస్తే చట్టాలను వెనక్కు తీసుకునే విధంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టాన్ని పార్లమెంటులో తీసుకురావాలని ప్రయత్నాలు ఉమ్మరంగా చేస్తుందని దానికి సంబంధించిన డ్రాఫ్టన్ రాష్ట్రాలకు పంపించిందని సవరణ చట్టం పార్లమెంట్ ఆమోదిస్తే తెలం గాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అందక మళ్లీ వ్యవసాయ సంక్షోభం ఏర్పడుతుం దని కాబట్టి విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని అఖిలభారత కిసాన్ సభ తెలంగాణ రైతుసంఘం డిమాండ్ చేస్తుందన్నారు. దేశంలో రైతులు పండించే పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంట్లో చట్టం చేయాలని దేశ వ్యాప్తంగా ఉన్న రైతుల అప్పులను మాఫీ చేయాలని 60 ఏళ్ల దాటిన రైతులకు పెన్షన్ ఇవ్వాలనిన్నారు. భవిష్యత్‌లో రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చేందుకు చాప కిందనీర్ల బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దాని తగ్గట్టుగా రాష్ట్ర రైతాంగాన్ని ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ ఉంటామని ఆయన అన్నారు. జిల్లాలో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని పేదలకు పోడు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకొస్తూ కొత్త టెక్నాలజీని రైతులకు అందివ్వాలని సబ్సిడీ యంత్రాలు సబ్సిడీ పథకాలు రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. వానకాలం సీజన్‌కు లక్ష రుణమాఫీ అమలుచేసి రైతులకు పెట్టుబడికి బ్యాంకుల ద్వారా రుణాలు అందివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు చిలుక బాల్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్, నాయకులు విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ సంబురాలు


కందనూలులో..


పెద్దకొత్తపల్లిలో..

నవతెలంగాణ- కల్వకుర్తి

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అద్భుత ఫలితాలు సాధించి అధికారంలోకి రావడంతో కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరా లు జరుపుకున్నారు. పట్టణంలోని మహబూబ్నగర్ చౌరస్తాలో నాయకులు బాణ సం చా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కాం గ్రెస్ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలో బైకుర్యాలీ నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో సైతం కర్ణాటక ఫలితాలే పునరావృత్తమవుతాయని వారు ధీమా వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలో కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద సంబురాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు బెలగంది వీరన్న ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, మండల కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ప్రజలకు సీట్లు పంచారు. ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించి తొలి ఆరంభం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జె మల్లయ్య, గొల్ల కృష్ణయ్య, జి గోవర్ధన్, వార్డ్ మెంబర్ కస్పె నాగరాజ్, శారద మల్లేష్, రామకృష్ణ, ట్రైసన్ రఘు, గొల్లరాజు, బొంత మొగులయ్య, హరీష్, చిన్నారెడ్డి, గొల్ల రాజు, పెంట మీది సత్తయ్య, లక్ష్మారెడ్డి, కుసూరు రవి, అంజి, మహేష్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: కర్ణాటకలోని కాంగ్రెస్ విజయంతో కాంగ్రెస్ శ్రేణులు జిల్లా కేంద్రంలో బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంచి, సంబరాలను జరుపుకున్నా రు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి, అర్థం రవి మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలుపొందిన శుభ సందర్భంగా ముందుగా కర్ణాటక ప్రజానీకానికి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోనాగర్ కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు, నాగర్ కర్నూల్ మండల ప్రెసిడెంట్ అధ్యక్షులు, కోటయ్య, తాడూరు మండల అధ్యక్షులు, ఐతోల్ లక్ష్మయ్య, కౌన్సిలర్లు, ఎండి నిజాముద్దీన్, సురేంద్ర, సుల్తాన్, తదితర ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చంపేట: ఆనాడు ఇందిరా గాంధీ నీ ఇబ్బందికి గురిచేసినప్పుడు కన్నడ ప్రజలు అండగా నిలబడ్డారు. ఇప్పుడు రాహుల్ గాంధీ ని ఇబ్బందులకు గురి చేస్తున్నప్పుడు కన్నడ ప్రజలు మేమున్నామని ముందుకు వచ్చి కాంగ్రెస్ గెలిపించినందుకు కన్నడ ప్రజలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసయ్య యాదవ్ శనివారం ఒక ప్రకటనలో శతకోటి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా లు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

అలంపూర్: తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించబోతుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల మహేష్ యాదవ్ అన్నారు. శనివారం కాంగ్రెస్ విజయం సాధించినందుకు గాను బాణసంచా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎలక్షన్లలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు గ్రామస్థాయి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాము, బత్తుల సత్య అడ్డాకుల భరత్, సిద్దు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వంగూరు: కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు పొందడంతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి పటాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రమేష్ గౌడ్ యూత్ అధ్యక్షులు క్యామ మల్లయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపు పొందడం ఖాయమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని వారు అన్నారు. కాంగ్రెస్ 131 సీటు సాధించుకోవడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ రఫీ జంగయ్య గెలవయ్య, శివశంకర్, చంద్రశేఖర్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించి ఏ పార్టీ ప్రమేయం లేకుండా గెలిచింది సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాకులు కాల్చి మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఆదేశాల మేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గులాం రసూల్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంబరానంటిన సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ పాపిరెడ్డి తాలూకా మైనార్టీ అధ్యక్షులు బాలపీరు, మైనార్టీ జనరల్ సెక్రటరీ సయ్యద్, కాంగ్రెస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్ పడాల నాగబాబు, చిన్న కారుపాముల కాంగ్రెస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సాదాపూర్ గ్రామ అధ్యక్షుడు కేశ్వరం రాజు పాల్గొన్నారు.

అధాని సంపదపై మోదీ స్పందించాలి

• సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు

ధరూర్ : అదాని సంపద ఎల్ఐసీ, బ్యాంక్ షేర్లు మయాజలపై మోదీ స్పం దించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీలో హటావ్ దేశ్‌లో బచావ్ ఇంటింటికీ సీపీఐ ప్రజా పోరు యాత్రలో భాగంగా శనివారం మండలంలోని మన్నపురం గుడ్డెందొడ్డి మాల్ దొడ్డి తదితర గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు.. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే నల్లధనాన్ని తీసు కువచ్చి పేదల అకౌంట్లో వేస్తామని చెప్పిన మొదటి వాగ్దానాన్ని బీజేపీ అమలు చేయలేక పోయిందని, భారతదేశాన్ని ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదనంతా అప్పగిస్తున్న బిజెపిని తరిమికొట్టాలన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం ధనికులు పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులు వారికి ఊడిగం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కర్రెప్ప, వినోద్, జిల్లా నాయకులు చెన్నయ్య, వెంకటేష్, కసిం, జిల్లా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలి

• సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పాదిల రామయ్య

నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు రెగ్యూలరైజ్ చేయాలని కొనసాగుతున్న సమ్మె శనివారానికి 16రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పాదిల రామయ్య వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం తీసుకున్న మూడు సంవత్సరాల కాల పరిమితి వ్యవధిలో పర్మినెంట్ చేయకపోవడంతోనే నిరవధిక సమ్మెకు పునుకున్నారని సమ్మెను నివారించి సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం బెదిరింపు ధోరణులకు పాల్పడుతుందని ఇది మంచిపద్ధతి కాదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో 9753 గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా 2018లో పరీక్ష రాసి ఎన్నికై మూడు సంవత్సరాల కాల పరిమితితో కేవలం 15 వేల రూపాయల వేతనంతో పూర్తిచేసుకుంటే మరి ఒక్క ఏడాది పొడిగించి పర్మినెంట్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాది పొడిగించడంతోనే సమ్మె అనివార్యమైందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్రస్థాయిలో 18అవార్డులు రావడం కేవలం పంచాయతీ కార్యదర్శుల శ్రమ ఫలితమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ బెదిరింపు ధోరణి మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-తెలకపల్లి

పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారి సమ్మెకు మద్దతుగా ఈ నెల 18న గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో టూల్ డౌన్ నిర్వహిస్తామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ సైదులు, లింగస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం వారిపై కరుడుగట్టినట్టుగా ఉండడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శి స్థానంలో మరొకరిని నియమించాలన్న నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు. లేనియెడల రాబోయే రోజుల్లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా టూల్ డౌన్ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు లక్ష్మయ్య, మైసమ్మ, అలివేల పార్వతమ్మ, నాగేష్, మహేష్, వీరస్వామి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

విధులకు హాజరు కాకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని ఒకవైపు ప్రభుత్వం హెచ్చరిస్తున్నప్పటికీ పంచాయతీ కార్యదర్శులు మాత్రం తగ్గేదే లేదంటున్నారు. కల్వకుర్తి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం పంచాయతీ కార్యదర్శులు యథావిధిగా సమ్మె చేపట్టారు ఈ సందర్భంగా. ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డ జూనియర్ పంచాయతీ కార్యదర్శి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మల్లేష్ యాదవ్, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ధన్వాడ

గత నాలుగు సంవత్సరాలనుండి ప్రొబిషనరీ పీరియడ్ పూర్తి చేసుకుని గ్రామాల్లో సేవలు అందిస్తూ, కోవిడ్ సమయంలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా మనందరికోసం పనిచేసిన పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యూర్ చేయకుండా ప్రభుత్వం వారిపై కక్ష పూరితంగా విధుల్లోకి చేరకుంటే స్థానికంగా డిగ్రీ పూర్తి చేసిన వారిని నియమిస్తామని బెదిరించడం హేయమైన చర్య అని అన్నారు. తిరిగి వారి అందరిని విధులలోకి చేర్చుకొని వారి డిమాండ్స్ ను నెరవేర్చాలన్నారు. లెనియెడల పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలు ఉండాలి

• ఎంపీపీ కొమ్ము మధు



నవతెలంగాణ- తెలకపల్లి

పిల్లలకు తమ తల్లిదండ్రుల పట్ల ప్రేమ అభిమానాలు గౌరవ మర్యాదలు ఉండాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శనివారం మండల కేంద్రం లోని సిద్దార్థ మోడల్ స్కూల్లో శృతిలయ కల్చరల్ అకాడమీ వేసవి సంగీత శిక్షణ శిబిరంలో భాగంగా తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం ఆచార్య రమేష్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపీపీ కొమ్ము మధు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల పట్ల విద్యార్థులు ఎలా మెలగాలో తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయన్నారు. అనంతరం పిల్లలు తమ తల్లిదండ్రులకు పాదాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, సిద్దార్థ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ గౌడ్, శృతిలయ కల్చరల్ అకాడమీ అధ్యక్షుడు చిత్తరంజన్ దాస్, ఉపాధ్యక్షుడు సుల్తాన్, మధు, వాలంటర్ భాగ్యశ్రీ, డాన్స్ మాస్టర్ భరత్, మండల నాయకులు, ఆనందు, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీలు

మరికల్ : ఎస్పీ ఆదేశాల పోలీసు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా జిల్లాలోని మండల కేంద్రంలో శనివారం సీడ్ షాప్స్, ఫర్టిలైజర్ షాప్స్ పై విస్తృతంగా దాడులు నిర్వహించి ముమ్మరంగా తనిఖీలు చేశారు.షాప్స్ యజమానులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉన్నారా లేదా అని విత్తన ప్యాకెట్స్, ఎరువులను, బిల్ బుక్స్, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అమ్మి మోసం చేస్తే షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మి పట్టుబడిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. వ్యవసాయదారులు విత్తనాలు కొనేముందు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, వ్యవసాయ అధికారి శివకుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన: ఎస్సై

ధరూర్ : వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే, రోడ్డు ప్రమాదాలను నివారించొచ్చని ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ వాహనదారులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ వద్ద వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలను, నిబంధనలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావొద్దన్నారు. వాహనదారులు తమ వాహనం పై ఉన్న చలనాలను ఆన్‌లైన్ ద్వారా చెల్లించి, పోలీసులకు సహకరించాలని ఆయన తెలియజేశారు. ట్రాఫిక్ సిబ్బంది శివకుమార్, రమేష్, గోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి పండుగ

నవతెలంగాణ - తెలకపల్లి

మండల పరిధిలోని రాకొండలో బొడ్రాయి మహెూత్సవ పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ మహెూత్సవాలను పురస్కరించుకొని శనివారం యజ్ఞాలు చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రాలు మధ్య గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ప్రజలు వైభవంగా యజ్ఞం నిర్వహించారు. అనంతరం బొడ్రాయికి అభిషేకాలు చేసి తీర్థప్రసాదాల వితరణ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్రవంతి నరేందర్‌గౌడ్, ఎంపీటీసీ శివారెడ్డి, గ్రామ నాయకులు పర్వతాలు, మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి, నిర్వాహకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

ధరూర్ : జిల్లా కేంద్రంలోని జెడ్పీచైర్‌పర్సన్ క్యాంప్ కార్యాలయంలో హనుమాన్ కబడ్డీ టీం జెర్సీలను జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కబడ్డీ టీం సభ్యులు మల్దకల్ మండలం మంగంపేట గ్రామ తరపున అయిజలో జరిగే కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నట్లు క్రీడాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ టీం డ్రెస్ స్పాన్సర్ వెంకటేష్, ధరూర్ రవి, గణేష్, క్రీడాకారులు ఉన్నారు.

రక్షణ కల్పించండి

కందనూలు: జిల్లా కేంద్రంలో శనివారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మనోహర్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి. అరవింద్ చారితో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ.. త్వరలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీసీ సంఘం నాయకులు బీసీలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులపైన గ్రా మస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలను ఓటు చైతన్యం చేసే కార్యక్ర మాలకు వేరే సామాజిక వర్గాల నుంచి ఎలాంటి ఒత్తిడి గాని, దాడులు గాని లేకుండా వాళ్ళ అక్రమంగా పెట్టే కేసులను పరిశీలించి బీసీ సంఘం నాయకులకు రక్షణ కల్పించి సహకరించాలని కోరారు. ఎస్పీని కలిసినవారిలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, జేఏసీ జిల్లా కన్వీనర్ డి అరవిందచారి ఉన్నారు.

ప్రజాసమస్యలపై పోరాటాలు చేయాలి

నవతెలంగాణ- ధరూర్

కొల్లాపూర్‌లో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ని సన్మానించి వారి చేతుల మీదుగా ఎన్టీఆర్ శాసనసభ ప్రసంగాలు వారి జీవిత చరిత్ర, పుస్తకాన్ని అందుకున్న టీఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ధరూర్ మండలానికి చెందిన ఉప్పేరు సుభాన్ మాట్లాడుతూ.. విద్యార్థి, ఉద్యోగ, ప్రజా,సమస్యలపై నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రేపు జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో యువతకి టికెట్లు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు


కందనూలులో..


తెలకపల్లిలో..